ప్రజాశక్తి

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

సందడిగా రమాప్రభ నామినేషన్

- తరలివచ్చిన ప్రజాసంఘాల నేతలు, పట్టభద్రులు
- పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు.. ఉత్తరాంధ్ర మలుపు : వక్తల ఉద్ఘాటన
- ప్రజల గొంతుకనవుతా : రమాప్రభ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, కలెక్టరేట్

ఒకటే ఉత్సాహం.. ఉత్తేజం. ఉత్తరాంధ్ర ప్రజల గొంతులు ఒక్కసారిగా.. ఒక్కటై నినదించాయి. 'పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు.. ఉత్తరాంధ్ర మలుపు' అంటూ హోరెత్తాయి. మహిళల కోలాటాలు, యువత తీన్‌మార్ డోలు చప్పుళ్లు.. కేరింతలు, నృత్యాలతో విశాఖ నగరం గురువారం కొత్త ఎన్నికల ఉత్సాహాన్ని సంతరించుకుంది. ఉత్తరాంధ్ర ప్రాంత వెనుకబాటుతనంపై ప్రశ్నించేందుకు ప్రజల గొంతుకై ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థిగా పోటీ చేస్తోన్న విద్యాధికురాలు, సామాజిక కార్యకర్త డాక్టర్ కోరెడ్ల రమాప్రభ నామినేషన్‌కు గురువారం ఉదయం విశాఖకు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజాసంఘాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పట్టభద్రులు, మహిళలు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో వచ్చి కదంతొక్కారు. భారీ ర్యాలీ, కలెక్టరేట్ వద్ద సభలో వందల మంది పాల్గొన్నారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ కావాలని, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాలని, రైల్వే జోన్ సాధన అవసరమని.. ఇలా సమస్య ఎక్కడ ఉంటే అక్కడ పరిష్కారం కోసం జరిగే పోరాటాలకు అండగా ఉండే పిడిఎఫ్ అభ్యర్థి గెలుపుకోసం మిగతా 2లో..

జగదాంబ జంక్షన్ మీదుగా సాగుతున్న ర్యాలీ

డ్యాన్సులతో ఆకట్టుకున్న యువత

మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, చిత్రంలో రమాప్రభ, వి. అజశర్మ

రమాప్రభ గెలుపును కాంక్షిస్తూ కరచాలనం చేస్తున్న యువతులు

మృత శిశువుకు అంబులెన్స్ కరువు

▶ వార్త మెయిన్‌లో..

వసతి గృహ విద్యార్థులకు జ్వరాలు

▶ వార్త 7లో..

పోర్టు ఆసుపత్రి ప్రయివేటీకరణ తగదు

▶ వార్త 4లో..

ఉద్యోగుల కోసం పాసింజర్ రైలు

- నేవల్ డాక్‌యార్డు (వి) గేట్ వరకూ నడిపేందుకు ఆలోచన
- తూర్పు నౌకాదళం నుంచి రక్షణ రంగ ఉద్యోగ సంఘాలకు లేఖ
- సర్దార్ పటేల్ వంతెనకు రిపేర్లు, మార్చి 15 నుంచి 15 నెలల మూత
- పోర్టు ట్రస్టు నిర్ణయంతో ఉద్యోగుల విధులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ నగరం నుంచి నేవల్ డాక్‌యార్డు (వి) గేటు వరకూ 15 నెలల పాటు ఒక పాసింజర్ రైలును రక్షణ రంగ ఉద్యోగుల కోసం నడపాలని తూర్పు నౌకాదళం తాజాగా రక్షణ రంగ యూనియన్లకు ఒక లేఖను రాసింది. ఈ మేరకు రైల్వే డిఆర్‌ఎం కార్యాలయానికి దీనికి సంబంధించిన సమాచారం పంపింది. తూర్పు నౌకాదళం హెడ్‌క్వార్టర్స్ (నేవల్ బేస్) నుంచి సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కమాండ్ లేబర్ ఆఫీసర్)కు ఫిబ్రవరి 13న రక్షణ రంగ విభాగాలైన నేవల్ డాక్‌యార్డు, ఎన్‌ఎడి, ఎంఒ(వి) యూనియన్లు, అసోసియేషన్లకు ఈస్ట్రన్ నేవల్ కమాండ్ అధికారి నుంచి లేఖ వెళ్లింది. ఈ పాసింజర్ రైలుకు అయ్యే ఛార్జీల వ్యయాన్ని రక్షణ రంగం పేమెంట్ చేయనున్నట్లు తెలుస్తోంది.

వివరాల్లోకి వెళితే..

విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ జనవరి 18న ఒక నిర్ణయం తీసుకుంటూ పోర్టు దగ్గర గల సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిడ్జిని, దీనికి సమాంతరంగా ఉండే నేవల్ డాక్‌యార్డు విజయనగర్ గేట్ వద్ద గల బ్రిడ్జిని మార్చి 15 నుంచి మూసివెయ్యాలని నిర్ణయించింది. పునరావాస పనులు, మెయింటెనెన్స్ నిమిత్తం ఈ నిర్ణయం తీసుకుని, మరలా 15 నెలల తర్వాత ఈ బ్రిడ్జిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని పోర్టు యాజమాన్యం ప్రకటించింది. ఈ 15 నెలలు రక్షణ రంగ సిబ్బంది ప్రత్యామ్నాయ పోర్టు రోడ్డులో ప్రయాణించాల్సి ఉంది. అయితే ఉద్యోగులు ఇలా వస్తే అదనంగా 6 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి మిగతా 2లో..

గ్లోబల్ టెక్ సమ్మిట్ ప్రారంభం

తొలిరోజు మంత్రులు అమర్‌నాథ్, రజని, రాజన్నదొర హాజరు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పల్సస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి దేశంలోని పలు ప్రధాన నగరాల్లో గ్లోబల్ టెక్ సమ్మిట్లు నిర్వహిస్తున్న నేపథ్యంలో విశాఖలో రెండు రోజులపాటు తలపట్టిన తాజా సమ్మిట్ స్థానిక వియంఆర్‌డిఎ చిల్డ్రన్స్ ఎరీనాలో గురువారం ప్రారంభమైంది. తొలి రోజు రాష్ట్ర మంత్రులు అమర్‌నాథ్, విడుదల రజని, పీడిక రాజన్న దొర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఇండియా డైరెక్టర్ జనరల్ అరవింద్ కుమార్, నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిఎమ్‌డి కమాండర్ అమిత్ రస్తోగి, ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ టివి.నారాయణ, యూరోపియన్ బిజినెస్ అండ్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ అడా డైనండో, బ్రిటిష్ హై కమిషనర్ ప్రజ్ఞా చతుర్వేది, పల్సస్ సిఇఒ గేదెల శ్రీనుబాబు, ప్రముఖ ఐటి సంస్థల అధినేతలు ఓం ప్రకాష్ నక్క, ప్రొఫెసర్ ప్రదీప్ శ్రీవాస్తవ్, డాక్టర్ నవ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. తొలత సమ్మిట్‌ను ఉద్దేశించి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ విశాఖలో వచ్చే నెల 3, 4 తేదీలలో జరుగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేయనుందని తెలిపారు. పలు దేశాల ఆర్థిక అభ్యున్నతిలో మిగతా 2లో..

సమ్మిట్ వేదికపై ఎంపీ ఎంవివి, అమర్‌నాథ్, రాజన్నదొర, రజని, శ్రీనుబాబు తదితరులు

మొదటి పేజీ తరువాయి..

సందడిగా రమాప్రభ నామినేషన్

నామినేషన్ వేసేందుకు వెళ్తున్న రమాప్రభ, లక్ష్మణరావు, శర్మ, ఐవి

పెద్దపెట్టున నినదిస్తూ విశాఖ రోడ్లపై వందలాది మంది ముందుకు సాగారు. డాబాగార్డెన్ సరస్వతీ పార్కు నుంచి జగదాంబ జంక్షన్ మీదుగా ఈ భారీ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకూ సాగింది. 250కు పైగా ప్రజా సంఘాలు బలపరుస్తున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ రమాప్రభకు వివిధ తరగతుల నుంచీ మద్దతు లభించింది. తొలుత అంబేద్కర్, తర్వాత తెన్నేటి, మదర్ థెరిసా విగ్రహాలకు పూలమాల వేసిన తర్వాత ర్యాలీ ఆరంభమైంది.

గడచిన ఆరేళ్లుగా బిజెపి ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ ఒక్క ప్రజా సమస్యనూ పరిష్కరించలేదని, పైగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిస్సిగ్గుగా సమర్థించుకున్నాడని ర్యాలీ సందర్భంగా సాధారణ జనం మండిపడ్డారు. కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కారు విభజన హామీ చట్టంలోని ఏ ఒక్క అంశాన్నీ ఆంధ్రప్రదేశ్‌కు, ఉత్తరాంధ్రకు అమలు చేయకుండా తీవ్ర ద్రోహం చేస్తోందంటూ పలువురు ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిరంతర పోరాటశీలి పిడిఎఫ్ : వక్తలు

గురువారం నామినేషన్ దాఖలు చేసే ముందు కలెక్టరేట్ వద్ద 250 ప్రజా సంఘాలు సహా పిడిఎఫ్ సంయుక్తంగా సభ నిర్వహించాయి. ఈ సభకు ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ అధ్యక్షత వహించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం మండలి బయటా, లోపలా పోరాడుతున్నామన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై పిడిఎఫ్ అభ్యర్థిగా నిలబెట్టిన డాక్టర్ కె.రమాప్రభకు అవగాహన ఉందన్నారు. మరో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో కోట్లకు పడగలెత్తే వారు ఓట్లు కోసం వస్తున్నారని, వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పోరాడే వారిపై ఈ సర్కారు కక్ష కట్టిందని, ఉపాధ్యాయులు, ఉద్యోగులపై పెటీ కేసులు పెట్టడం సిగ్గుచేటని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ గడచిన ఆరేళ్లలో ఉత్తరాంధ్ర నుంచి పిడిఎఫ్ అభ్యర్థి మండలిలో లేనందున తీవ్ర నష్టం జరిగిందని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు బిజెపి ఒడిగట్టిందని, రైల్వే డివిజన్ పోయిందని, జోన్ రాకుండా కేంద్రం దొంగ నాటకాలతో కాలం నెట్టుకొస్తోందని తెలిపారు. పిడిఎఫ్ లేకపోతే విశాఖ, ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఎంత అన్యాయం జరిగిందో చదువుకున్న వారంతా గుర్తించారన్నారు. తాజాగా అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు ఎమ్మెల్సీగా పోటీచేస్తూ 'ఓట్లేయండి.. సేవ చేస్తాం' అంటూ పట్టభద్రుల ఓట్లను అడుక్కుంటున్నారని, గడచిన 30 ఏళ్లుగా ఉత్తరాంధ్రలో వివిధ తరగతుల ప్రజలకు రమాప్రభ సేవలందిస్తున్నారని శర్మ గుర్తుచేశారు.

ఉత్తరాంధ్రకు రూ.24 వేల కోట్లుకుగాను రూ.450 కోట్లే వచ్చాయి : రమాప్రభ

ఉత్తరాంధ్ర వెనుకబాటుతనంపై ప్రశ్నించే గొంతులు మూగబోతున్నాయని, ఏపి విభజన హామీ చట్టం ప్రకారం ఈ ప్రాంతానికి రూ.24 వేల కోట్లు నిధులు అభివృద్ధి కోసం రావాల్సి ఉండగా కేవలం రూ.450 కోట్లే వచ్చాయని పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని మోసం చేసిందన్నారు. ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి మూడున్నరేళ్లయినా మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమాలకు, రైల్వే జోన్ సాధనకు సాగుతున్న పోరాటాలకు అండగా ఉంటానన్నారు.

పెద్ద సంఖ్యలో ఉద్యమ, ప్రజా సంఘాల నేతలు హాజరు

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ అధ్యక్షతన సాగిన సభలోనూ, రమాప్రభ నామినేషన్ ర్యాలీలోనూ ఉద్యమ నేతలు సిహెచ్.నర్సింగరావు, కె.లోకనాథం, ఎం.జగ్గునాయుడు, డాక్టర్ బి.గంగారావు, తమ్మినేని సూర్యనారాయణ, రెడ్డి వేణు, గోవిందరావు, అప్పలనర్స, ఎం.పైడిరాజు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి, రాము, పలు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

గ్లోబల్ టెక్ సమ్మిట్ ప్రారంభం

తెలుగు వారి పాత్ర కీలకంగా ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని టెక్ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కరోనా అనంతరం ఐటి ఉద్యోగులు వర్క్ ఫ్రం హోంకు అలవాటుపడ్డారని, ఇకపై ఈ ఉద్యోగులు వారి వారి స్వగ్రామాల నుంచే తమ కార్యకలాపాలు కొనసాగించుకునేందుకు సిఎం వర్క్ ఫ్రం హోం టౌన్ కాన్సెప్ట్‌ను తీసుకువచ్చారని తెలిపారు. అందుకోసం రాష్ట్రంలోని సచివాలయాల్లో 15 వేల డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేశారని తెలిపారు. గ్లోబల్ టెక్ సదస్సుకు హాజరైన వారంతా వచ్చే నెలలో విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సదస్సులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సృష్టించడమే సిఎం జగన్ లక్ష్యమన్నారు. ఈ సదస్సులో జరిగే వైద్య పరమైన చర్చలు ఏపి అభివృద్ధికి దోహదపడతాయని ఆశిస్తున్నానన్నారు. ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర మాట్లాడుతూ జిసిసి ప్రవేశ పెట్టిన ఈ - కామర్స్, ఈ - ప్రోక్యూర్మెంట్ విధానం డిజిటల్ రంగంలో సాధించిన అభివృద్ధి అని తెలిపారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ గిరిజన ప్రాంతాల్లో వ్యాపారాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అరకు కాఫీ, తేనె, పసుపు, చింతపండు వంటి ఉత్పత్తులు ఇప్పుడు అమెజాన్ లాంటి ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా ప్రపంచానికి చేరువయ్యాయనిచెప్పారు. గ్లోబల్ టెక్ సమ్మిట్ కన్వీనర్ గేదెల శ్రీనుబాబు మాట్లాడుతూ ఐటి పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో ఉన్న సౌకర్యాలను ఎంఎంసిలకు తెలియజేయడంతో పాటు, ఐటి రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలోని అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ గ్లోబల్ టెక్ సమ్మిట్ ప్రధాన ఉద్దేశమని అన్నారు.

ఉద్యోగుల కోసం పాసింజర్ రైలు

వస్తుంది. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలోని అనువైన ప్రదేశం నుంచి నేవల్ డాక్‌యార్డు విజయనగర్ గేటు వరకు (పోర్టుకు సంబంధించిన లీజుడ్ లైన్)లో పాసింజర్ రైలు నడపాలన్న ప్రతిపాదన వచ్చింది. ఉదయం 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకూ, తిరిగి సాయంత్రం 4.30 గంటల నుంచి 7.30 గంటల వరకు పలు దఫాలు రైలు నడపాలని తూర్పు నౌకాదళం నుంచి ప్రతిపాదన వచ్చింది. అందుకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలపాలని యూనియన్లను తూర్పు నౌకాదళ అధికారులు కోరుతున్నారు. ఈ నెల 21లోగా అభిప్రాయాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని యూనియన్లకు విన్నవించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల తొలిఘట్టం ప్రారంభం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

మార్చి 13న ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పోరులో నామినేషన్ల పర్వం గురువారం ప్రారంభమైంది. ఈ ప్రాంతానికి చెందిన విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలకు చెందిన సుమారు 250 ప్రజా సంఘాల మద్దతుతో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కోరెడ్ల రమాప్రభ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం రోజునే రెండు సెట్ల నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునకు అందజేశారు. ఆమె వెంట పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ఉన్నారు. తొలి రోజు ఈ ఒక్క నామినేషనే దాఖలైంది.

ఎన్నికల మీడియా సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్ : కలెక్టరేట్‌లోని డిఎస్ఒ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి ఆరు జిల్లాల పరిధిలో ఇది పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సలహాలు, వారి సందేహాలను నివృతి చేసేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.

ఈనెల 23 వరకు ప్రతిరోజూ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తాను ఎమ్మెల్సీ నామినేషన్లను స్వీకరిస్తానన్నారు. ఒక్కొక్క అభ్యర్థి నాలుగు నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల లోపల అభ్యర్థుల వాహనాలను అనుమతించబోమని, అభ్యర్థితో పాటు నలుగురు ప్రతిపాదకులు మాత్రమే నామినేషన్ వేసే ప్రదేశానికి రావచ్చన్నారు. పోటీ అభ్యర్థులు తమ ఆస్తులు, తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను ఫారం 26లో రూ.100 నాన్ జ్యూడిషియల్ స్టాంప్‌తో తెలియజేయాలన్నారు.

ఈనెల 24న నామినేషన్ల పరిశీలన, 27న నామినేషన్ ఉపసంహరణ, మార్చి 13న ఎన్నికలు జరుగుతాయన్నారు. పోలింగ్ నిర్వహణకు గతం కంటే 34 అదనంగా 341 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఒక ప్రీసైడింగ్ ఆఫీసర్, ముగ్గురు సిబ్బంది ఉంటారన్నారు. మరో 20 శాతం మంది రిజర్వు సిబ్బందితో కలిపి పోలింగ్‌కు అవసరమైన సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ స్థాయి అధికారి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. ప్రత్యేకంగా రిసెప్షన్, బ్యాలెట్ పత్రాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏ జిల్లాకు ఆ జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు.

స్వర్ణభారతి ఇండోర్ స్టేడియానికి పోలింగ్ బాక్సులు

పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను విశాఖ నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియానికి తరలిస్తామన్నారు. ఏదైనా కారణంతో పోలింగ్‌జాప్యంతో సకాలంలో బాక్స్‌లను చేరవేయలేని పరిస్థితుల్లో అక్కడ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి, మరుసటి రోజున స్వర్ణభారతి స్టేడియానికి చేరవేస్తామన్నారు.

ఆర్ఒ స్థాయి వరకు పోలింగ్ సిబ్బందికి శిక్షణనిచ్చామని, ఇతర సిబ్బందికి కూడా శిక్షణనిస్తామన్నారు. నామినేషన్ల స్వీకరణకు పది రోజుల ముందు వరకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించి ఓటర్లుగా నమోదు చేశామని, ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గంలో 2,87,520 మంది ఓటర్లున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా పోలీసు బందోబస్తు, ఇతర భద్రతా చర్యలను నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ వివరించారు.

అన్ని స్థానాల్లో మహిళలే పోటీ

ప్రజాశక్తి- కలెక్టరేట్ : రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో తమ పార్టీ తరపున మహిళలే పోటీ చేస్తారని జాతీయ కార్యదర్శి ఎస్.సుబ్రమణి అన్నారు. మహిళ సాధికారతే ముఖ్య ఎజెండా అని, తమ పార్టీ ఏ రాజకీయ పార్టీకి పోటీ కాదని స్పష్టం చేశారు. గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ అత్యాచారాలు, వేధింపులకు గురౌతున్న మహిళలకు న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతోనే అమ్మపార్టీని స్థాపించినట్లు వెల్లడించారు.

పోటీ పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఎంవిపి. కాలనీ : ఈ నెల 17, 19వ తేదీలలో జిల్లాలో జరగబోయే ఎపిపిఎస్సి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ బోర్డు నిర్వహించనున్న ఎస్సై పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం వివిధ పోటీ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులుతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఆరోపణలు మానుకోవాలి

ప్రజాశక్తి- కలెక్టరేట్ : జివిఎంసి కమిషనర్, ఇతర అధికారులపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అసత్య ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని వైసిపి కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, చెన్నా జానకిరామ్, కంటిపాము కామేశ్వరి, కెవిఎన్ శశికళ హెచ్చరించారు.. గురువారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

పాలనలో వైసిపి పూర్తి వైఫల్యం

ప్రజాశక్తి-కలెక్టరేట్: పాలనలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ఆరోపించారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇస్తే ఉద్ధరిస్తానంటూ ప్రజలను నమ్మించి, తీరా అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ అందరినీ నట్టేట ముంచారన్నారు. ప్రత్యేక హోదా సాధన, పోలవరం ప్రాజెక్టు కోసం కేంద్ర మెడలు వంచుతానని ప్రగల్భాలు పలికి, తోక ముడిచారన్నారు. విశాఖ రైల్వేజోన్‌ను గాలికి వదిలేశారని తెలిపారు.

పేరు మార్పు

నేను, కీప్పడథార కుంజనల్లై సోమశేఖరన్ (పాత పేరు) S/o కుంజన్ పిల్లై దామోధరన్ పిల్లై, ఇంటి నెం. 2-186, శ్రీ విజ్ఞాన్ స్కూల్ ప్రక్కన, శాంతినగర్, చోడవరం, అనకాపల్లి జిల్లా. పేరు మార్పు అనంతరం **కుంజన్ పిల్ల సోమశేఖరన్ నాయర్ S/o కుంజన్ పిల్లై దామోధరన్ పిల్లై.** ఇప్పటినుండి నా పేరు **కుంజన్ పిల్ల సోమశేఖరన్ నాయర్.**

ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయనది ఏమనగా నా క్లయింట్ ఆయన శ్రీ దేవి చరణ్ పఠనాయిక తండ్రి లోకమెహన్‌రావు పఠనాయిక గొడాభా డోర్.నెం.9-1-92/5 నూరెశిపువానిపాలెం, నియర్ స్వర్ణభారతి స్టేడియం, ఆపోసిట్ స్పెన్సర్ హైపర్ మార్కెట్, విశాఖపట్నం నివాసస్తులు, శ్రీ తిరుపతి వసంత కుమార్ గారి నుండి అపార్టుమెంటును కొనుగోలు చేయుచున్నారు. శ్రీ తిరుపతి వసంతకుమార్ గారు SBI వారి నుండి సదరు ఆస్తిని కొనుగోలు చేయునప్పుడు 3215/2004 నెంబరు దస్తావేజును SBI వారు ఇవ్వలేదు. శ్రీ తిరుపతి వసంత కుమార్ గారు గత 2011 నుండి సదరు షెడ్యూల్ ఆస్తిని పెట్టి ఆక్షేపణలు లేకుండా అనుభవిస్తున్నారు. శ్రీదేవి చరణ్ పఠనాయిక గారికి JM FINANCIAL HOME LOANS LTD వారు గృహ రుణం మంజూరు చేసినారు. కనుక ఏవ్యక్తికైనకు ఏదైన కంప్లైట్, హక్కు లేదా ఆసక్తి షెడ్యూల్ ఆస్తిపై ఉన్నచో తమ క్లయిమ్/ ఆక్షేపణలు లిఖితపూర్వకంగా అందుకు ఆధారమైన రుజువులతో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 10 దినములలో తెలియజేయిగలరు. అట్లు చేయనిచో చెల్లుబాటు క్లైములు/ సమర్ధనియమైన ఆక్షేపణలు లేవని భావించబడుతుంది.

SUNKARA GANDHI , ADVOCATE.
31-32-71, Dabagardens
Visakhapatnam
Cell : 9440643227

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

O.S.No. 222/2013

Between:

భూపతిరాజు స్వరాజ్యలక్ష్మి మరియు వగైరాలు ...వాదులు

V/s

కలిదిండి రామాంజనేయరాజు మరియు వగైరాలు ...ప్రతివాదులు

5వ ప్రతివాది: మంతెన రమాదేవి, భర్త: వి.ఆర్.ఎస్.ఎస్.వర్మ, డో.నెం. 2-109/47, బి3-311, వైశాఖి స్కై లైన్, ఎండాడ, గీతం ఇంజనీరింగ్ కాలేజీ, విశాఖపట్నం-530045.

పై నెంబరు గ్రంథంలో **5వ ప్రతివాది అయిన మంతెన రమాదేవి గారికి** అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను సమన్లు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది.06-03-2023 తేదికి వాయిదా అయివున్నది. కావున **5వ ప్రతివాది అయిన మంతెన రమాదేవి గారు ది.06-03-2023 తేదీన ఉదయం 10:30 ని:లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంథమును **5వ ప్రతివాది అయిన మంతెన రమాదేవి గారి** పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
భీమవరం, వాది తరపు అడ్వకేట్, భీమవరం.
15-2-2023 సెల్:98482 11102

అభివృద్ధికి నోచని ఉడా కాలనీ

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 7, 8 వార్డుల కలయికలో అతి పెద్ద కాలనీగా మిథిలాపురి ఉడాకాలనీ ఏర్పాటైంది. ఈ కాలనీ ఏర్పడి 30 ఏళ్లు కావస్తున్నా కనీస వసతులు లేక కాలనీవాసులు ఇబ్బదులు పడుతున్నారు. ప్రధానంగా జాతీయ రహదారి నుంచి కాలనీకి వచ్చే ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోలేదు. ఈ రోడ్డు పలు చోట్ల ఆక్రమణకు గురైంది. రహదారికిరువైపులా ఫుట్‌పాత్ ఆక్రమణకు గురికావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు సరిగా లేక, విధిదీపాలు వెలగక కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. దీనిపై ఫిర్యాదులు చేసినా స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాళ్లు తేలిన రహదారి

కాలనీ నిర్మాణ సమయంలో వేసిన రహదారులే పలు చోట్ల ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల రాళు తేలిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బదులు తప్పడం లేదు. కాలనీలో పలు చోట్ల వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రి పూట విధులకు వెళ్లి వచ్చే మహిళలు ఇబ్బంది పడుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరుకుంది. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

గుంతలు పడిన రోడ్డు

పట్టని ఉడా, జివిఎంసి

సుమారు 30 ఏళ్ల క్రితం ఈ లే-అవుట్‌ను ఉడా ఏర్పాటుచేసింది. వుడా లే-అవుట్ అని ఎక్కువ మంది కొనుగోలు చేశారు. కానీ తర్వాత ఉడా మాత్రం అభివృద్ధి పనులు చేయలేదు. ఇప్పుడు జివీఎంసీ కూడా అభివృద్ధి పనులు చేయడంలేదు. దీంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటంలేదు.

త్రిమూర్తులురాజు
కాలనీ అధ్యక్షులు

దశలవారీగా పరిష్కారం

కాలనీలో రహదారులు, డ్రెయినేజీ సమస్యల పరిష్కారంతో పాటు పార్కులు కూడా అభివృద్ధి చేపట్టాం. కాలనీ ప్రధాన రహదారి అభివృద్ధిపై సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్తాను. మరికొన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం. కాలనీని అభివృద్ధి చేస్తాం.

లొడగల అప్పారావు
కార్పొరేటర్

శిల్పారామంలో చేనేత హస్తకళల ప్రదర్శన

చేనేత హస్తకళల ప్రదర్శనను ప్రారంభిస్తున్న విశ్వనాథరెడ్డి

ప్రజాశక్తి -పిఎం పాలెం : మధురవాడ శిల్పారామంలో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ ప్రదర్శన, అమ్మకాలను ఎఒ టి.విశ్వనాథరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, చేనేత ప్రదర్శన, అమ్మకాలకు శిల్పారామం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ హ్యాండ్లూమ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళా ఆర్గనైజేషన్ సభ్యులు బట్టు సురేష్, అందే శ్రీనివాస్ మాట్లాడుతూ, చేనేత కార్మికులను ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో ప్రతి చోటా ఇటువంటి తరహా ప్రదర్శన అమ్మకాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మధురవాడ శిల్పారామంలో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 19వ తేదీ వరకు చేనేత హస్తకళ ప్రదర్శన అమ్మకాల మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. దాదాపుగా 50 స్టాళ్లను ఏర్పాటుచేసి వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాలను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకొని చేనేత కార్మికులను ప్రోత్సహించాలని కోరారు.

20న ఓపెన్ డే

ప్రజాశక్తి- భీమునిపట్నం : స్థానిక ఎస్‌విఎల్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న మౌలిక వసతులను పరిచయం చేసి, తద్వారా నాణ్యమైన విద్యావకాశాలను పొందుటకు అనుగుణమైన పరిస్థితులను కల్పించుట నిమిత్తం ఈ నెల 20న తమ కళాశాలలో 'ఓపెన్ డే' కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మంజుల తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో జూనియర్ కళాశాలను అధ్యాపకులు సందర్శించారు.

జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆహ్వానం అందిస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపకులు

పాఠశాలలను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని మజ్జివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణంరాజుపేట ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ గురువారం సందర్శించారు. మజ్జివలస జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కృష్ణంరాజుపేట ప్రా థమికోన్నత పాఠశాలను సందర్శించారు. గ్రామంలో ఉన్న పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. హెచ్ఎం మురళీమోహన్ పట్నాయక్, ఉపాధ్యాయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ఎలా ఉందో విద్యార్థిని అడిగి తెలుసుకుంటున్న డిఇఒ

90 క్వింటాళ్ల బియ్యం సీజ్

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామానికి చెందిన సాయి లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్‌లో అక్రమంగా నిల్వ ఉన్న 90 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసినట్లు సిఎస్ డిటి గురువారం తెలిపారు.

ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని వేంపాడు హైవే జంక్షన్ వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ గాయపడ్డాడు. ఉద్దండపురం నుండి వేంపాడు వెళ్లే ట్రాక్టర్ జంక్షన్ వద్ద మలుపు తిప్పుతుండగా తుని నుండి విశాఖపట్నం వెళ్లే లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ బోల్తా పడటంతో డ్రైవర్ మల్లు దుర్గ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ట్రాక్టర్ రోడ్డుకు అడ్డంగా ఉండి పోవడంతో జాతీయ రహదారిపై వాహనాలు భారీగా నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి క్రేన్ సహాయంతో ట్రాక్టర్‌ను తొలగించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

17 నుంచి ఖోఖో పోటీలు

ప్రజాశక్తి- భీమునిపట్నం : 14 ఏళ్ల లోపు బాల, బాలికలకు 66వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు స్థానిక సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన సుమారు 400 మంది బాలురు, బాలికలు, కోచ్ మేనేజర్లు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

2 పంచాయతీలకు బ్లీచింగ్

ప్రజాశక్తి -తగరపువలస : తూడెం, చెరుకుపల్లి పంచాయతీలకు చిప్పాడ దివీస్ సంస్థ రూ.20,904 విలువైన 16 బ్లీచింగ్ పౌడర్ బస్తాలు, 24 సున్నం పౌడర్ బస్తాలను గురువారం ఆయా సర్పంచ్‌లు జి.నర్సయ్యమ్మ, ఆర్.దుర్గాలమ్మకు యాజమాన్య ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సంస్థ ప్రతినిధులు నాగరాజు, కె.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆయిల్ టాంకర్ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి -ములగాడ : ఆయిల్ ట్యాంకర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఐఎన్ఎస్ డేగ వద్ద గురువారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి మల్కాపురం పోలీసుల కథనం ప్రకారం... షీలానగర్ నుంచి ఈస్ట్ ఇండియా ఆయిల్ కంపెనీ వైపు వెళుతున్న యుపిఎంహెచ్-04- ఎల్ఈ -2674 ఆయిల్ ట్యాంకర్ లారీ మారుతీ సర్కిల్ వద్ద ఐఎన్ఎస్ డేగా వైపు ఎడమ మలుపు తీసుకుంది. అక్కడే డ్రైవర్ బందులాల్ యాదవ్ (30) నిర్లక్ష్యంగా రివర్స్ డ్రైవింగ్ చేస్తూ మారుతీ సర్కిల్ వద్ద నిలబడి ఉన్న గాజువాక ప్రాంతానికి చెందిన పొన్నగంటి సూర్యనారాయణ (60)ను బలంగా ఢీకొట్టి ఈడ్చుకుపోయాడు. దీంతో సూర్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. మల్కాపురం పోలీసులకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో సిఐ లూథర్‌బాబు, సిబ్బందితోపాటు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం మృతుని కుటుంబానికి సమాచారం అందించారు. మృతుని కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కెజిహెచ్‌కు తరలించారు. ట్యాంకర్ డ్రైవర్, క్లీనర్లను అదుపులోకి తీసుకున్నారు. ట్యాంకర్‌ను స్టేషన్‌కు తరలించారు.

కారు ఢీకొని లారీ క్లీనర్ దుర్మరణం

ప్రజాశక్తి-యలమంచిలి రూరల్ : మండలంలోని లక్కవరం గ్రామ సమీపంలో కారు ఢీకొన్న ప్రమాదంలో లారీ క్లీనర్ దుర్మరణం చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... అనకాపల్లి మండలం మారేడుపూడి గ్రామానికి చెందిన లారీ క్లీనర్ వెలుగుల దుర్గ వెంకట అప్పారావు (28), అగనంపూడికి చెందిన లారీ డ్రైవర్ జాజుల సూర్యనారాయణ తుని వైపు నుంచి అనకాపల్లి వైపు లారీలో వస్తూ బుధవారం రాత్రి 8.30 గంటల సమయంలో భోజనం కోసం లక్కవరం సమీపంలో ఆగారు. డ్రైవర్ లారీలో ఉండగా, క్లీనర్ దుర్గ వెంకట అప్పారావు భోజనం కోసం అక్కడ రోడ్డు దాటుతుండగా, అదే సమయంలో ఏపీ 31ఎ 7666 నెంబరు గల కారు ఆయన్ను ఢీకొట్టింది. దీంతో దుర్గ వెంకట అప్పారావు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రూరల్ ఎస్ఐ కె.సన్నిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా సదరు కారు డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి ఎటువంటి హార్న్ కొట్టకపోగా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వలనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెప్పారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -కంచరపాలెం : ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి గాయాలైన ఘటన మర్రిపాలెం బిఆర్‌టిఎస్ రహదారిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది ఘటనకు సంబంధించి స్థానికులు, కంచరపాలెం ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం... మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్ ప్రాంతానికి చెందిన యువకుడు పి.సాగర్ గురువారం ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం బిఆర్‌టిఎస్ రహదారిలో నడుస్తున్నాడు. ఈ క్రమంలో విజయనగరం ప్రాంతానికి చెందిన పి.మురళీ మర్రిపాలెం బిఆర్‌టిఎస్ రహదారి మీదుగా కరాస వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో రహదారిని దాటుతున్న సాగర్‌ను గమనించి మురళీ ద్విచక్ర వాహన వేగాన్ని తగ్గించే క్రమంలో అదుపు తప్పి అతన్ని ఢీకొట్టాడు. దీంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. ప్రమాదంలో సాగర్‌కు స్వల్ప గాయాలు కాగా మురళీ కుడికాలికి తీవ్రగాలయాలయ్యాయి. కంచరపాలెం ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్ స్పందించి ఇరువురిని 108 సహకారంతో కెజిహెచ్‌కు తరలించారు.

పప్పు చిట్టీల మోసం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఎంవీపీ పోలీసుస్టేషన్ పరిధి పెదవాల్తేరులో నివాసముంటున్న సూర్యకుమారి పప్పు చిట్టీలను ప్రారంభించింది. క్రమంగా వినియోగదారులు పెరగడంతో నెలకు ఐదు వందలు చెల్లిస్తే ఏడాదికి రూ.8 వేల విలువైన సరుకులందించేది. ఈ క్రమంలో దసరా, సంక్రాంతి పండుగల నేపథ్యంలో పప్పుల చిట్టీలు పేరు పెట్టి చైన్ పథకం అమలుచేసేంది. ఇందులో మరికొందరిని చేర్పిస్తే స్పెషల్ డిస్కౌంట్స్, కమిషన్స్ ఇచ్చేది. దీంతో కూలీలు, ఆటోడ్రైవర్లు, కార్మికులు, మహిళలు ఇలా వందలాదిమంది సభ్యులుగా చేరారు. నెలలు గడుస్తున్నా తమకు సరుకులు ఇవ్వకపోవడంతో బాధితులు ఆమె ఇంటికి చేరుకొని నిలదీశారు. బిజినెస్‌లో బాగా నష్టపోయానని అందరికీ డబ్బులు ఇస్తానని, అందుకు కాస్త గడువు కావాలని పప్పుల చీటీ నిర్వాహకురాలు కోరింది. ఆమెపై నమ్మకం లేక నివాసం వద్ద గురువారం బాధితులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటనపై పోలీసులను సంప్రదించగా బాధితులు ఎవరూ చిట్టీల నిర్వహకురాలిపై ఫిర్యాదు చేయలేదని తెలిపారు. ఫిర్యాదు అందితే చర్యలు చేపడతామని ఎంవీపీ పోలీసుస్టేషన్ సిఐ మల్లేశ్వరరావు తెలిపారు.

గట్టు తెగిన తోకాడ చెరువుతో అవస్థలు

- అపార్టుమెంట్ల ప్రాంతంలోకి చేరిన నీరు
- స్పందించని ఐలా, జివిఎంసి అధికారులు

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 71వ వార్డు పరిధిలోని తోకాడ శ్మశాన వాటిక చెరువు గట్టు మూడు రోజుల క్రితం తెగింది. దీంతో చెరువులో ఉన్న మురుగు నీరు మొత్తం కుంచమాంబ కాలనీ, చెరువు సమీపంలో ఉన్న సమైఖ్య అపార్ట్‌మెంట్, స్వర్ణ సాయి, సిరి, గ్రీన్ లైఫ్ అపార్ట్‌మెంట్ల పరిధిలోకి ఈ నీరు ప్రవహించింది. అపార్ట్‌మెంట్ల గోడలను తాకి నీరు నిల్వ ఏర్పడింది. ప్రస్తుతం వర్షాకాలం కాదు కాబట్టి చెరువు నుంచి సాధారణంగా నీరు ప్రవహిస్తోంది. అదే వర్షాకాలం అయితే విపరీతమైన నీరు ప్రవహించి ముంపునకు గురయ్యే ప్రమాదముండేది. గత ఏడాది వర్షానికి కుంచమాంబ కాలనీ మొత్తం మునిగిపోయి, మూడు రోజులు రాకపోకలు సాగలేదు. అదే ప్రమాదం మరలా జరగకుండా ఉండాలంటే తెగిపోయిన గట్టును పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న చెరువులో నీరు మురిగిపోయింది. ఆ నీరంతా అపార్ట్‌మెంట్ల సమీపంలోకి చేరి నిల్వ ఉండటంతో విపరీతమైన దుర్వాసన వస్తోంది. దోమలు, ఈగలు పెరిగాయి. పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఆ మురుగులోకి దిగిన పందులు గుంపులుగా జనావాసాల్లోకి వస్తుండటంతో మరింత దుర్వాసన వెదజల్లుతోంది. ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ దృష్టికి అపార్ట్‌మెంట్ వాసులు తీసుకెళ్లారు. దీనిపై ఐలా, జివిఎంసి అధికారులు స్పందించి చెరువును శాశ్వతంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

దీనిపై ఐలా జోనల్ కమిషనర్ సూర్యనారాయణను ప్రశ్నించగా ఈ చెరువు తమ పరిధిలోకి రాదని చెప్పారు. అయినా తాను జివిఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాద్‌బాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తమ సిబ్బందిని కూడా పంపి పరిశీలిస్తామని చెప్పారు.

అపార్టుమెంట్ ప్రహరీ వద్దకు చేరి నిల్వ ఉన్న మురుగు నీరు

విపరీతమైన దుర్వాసన

చెరువు గట్టు తెగిపోవడంతో మురుగునీరు అపార్ట్‌మెంట్ చుట్టూ చేరి దుర్వాసన వెదజల్లుతోంది. దుర్వాసన భరించలేకపోతున్నాం. పందులు గుంపులుగా వచ్చి మరింత ఇబ్బంది చేస్తున్నాయి. గాలి వీచినప్పుడు ఈ దుర్వాసన మరింత ఎక్కువగా ఉంటోంది. ఐలా అధికారులు గానీ, జివిఎంసి అధికారులు గానీ స్పందించి శాశ్వతంగా చెరువు గట్టును అభివృద్ధి చేయాలి. వర్షం వస్తే ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. వెంటనే చెరువు గట్టు మరమ్మతు పనులు చేపట్టాలి.

తొడన్న,
సమైఖ్య అపార్ట్‌మెంట్ వాసి

డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి -కంచరపాలెం : కంచరపాలెం ప్రభుత్వ ఐటిఐ (ఓల్డ్)లో లైట్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ జె.శ్రీకాంత్ తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బ్యాచ్ కోసం 18 సంవత్సరాలు నిండి లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లెర్నర్స్ లైసెన్సు పొంది ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9885213809, 9177967397 ఫోన్ నెంబర్లను ఆఫీసు పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

'బిసి జనభేరి'ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : బీసీ హక్కుల సాధన కోసం ఈ నెల 22వ తేదిన మంగళగిరిలో చేపట్టే బీసీ జనభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశాఖపట్నం బీసీ సేన అధ్యక్షుడు పోతుబంతి హరికృష్ణ పిలుపునిచ్చారు. జన గణనలో బీసీలను సామాజికవర్గాల వారిగా లెక్కించాలని, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్ర మంత్రివర్గంలో బీసీలకు ప్రత్యేకంగా శాఖను ఏర్పాటుచేయాలని, ఉన్నత విద్యా మండలిలో, ఉన్నత ఉద్యోగాల్లో బీసీలకు ప్రమోషన్ కల్పించాలనే డిమాండ్లతో బీసీ జనభేరి సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి చర్చించనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగేలా కార్యాచరణను రూపొందించుకుందామన్నారు.

'ఉత్తరం'లో కెకె.రాజు గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు పార్టీ కార్యాలయంలో గురువారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయానికి విచ్చేసి సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతులను కెకె.రాజు పరిశీలించి అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటిని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, వావిలపల్లి ప్రసాద్, కంటిపాము కామేశ్వరి, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, పైడి రమణ, రత్నాకర్, సీనియర్ నాయకులు, కిరణ్ రాజు, బొడ్డేటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో తెలంగాణ మంత్రి నిరంజన్ రెడ్డి

ప్రజాశక్తి-సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని గురువారం తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు, ఆయన ముందుగా కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ గోదాదేవి సన్నిధిలోనూ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. అధికారులు ప్రసాదాన్ని అందించారు.

అప్పన్న ఆలయంలో ఆర్జిత సేవలు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్న ఆలయంలో గురువారం అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన కార్యక్రమాన్ని, అనంతరం స్వామివారి నిత్య కల్యాణాన్ని అర్చకులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సేవలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి ప్రభుత్వ కల్యాణ మండపంలో గురువారం 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రజానీకంలో పార్టీలకతీతంగా 90 శాతం మందికి పథకాలు అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వం ముందుందన్నారు. గృహసారథులు, వాలంటీర్లు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని చెప్పారు. అర్హులై పథకాలు అందని వారు ఉంటే వచ్చేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కె.లక్ష్మణరావు, ఎంపిపి కె.రాంబాబు, జెడ్‌పిటిసి సభ్యులు ఎస్.గిరిబాబు, నాయకులు బంగారప్పుడు, గురునాయుడు, ఆదిబాబు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పోర్టు ఆసుపత్రి ప్రయివేటీకరణ తగదు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పింఛన్‌దారులు

ప్రజాశక్తి- మాధవధార : పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ప్రయివేటీకరణను తక్షణమే కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ నెల 27వ తేదీన పోర్టు హాస్పిటల్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నాకు సంబంధించిన కరపత్రాలను కళింగనగర్‌లో గల సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగులకు ఇస్తున్న చౌకబారు మందులను రద్దుచేసి, ప్రముఖ కంపెనీల మందులను సరఫరా చేయాలని అన్నారు. ఈ ధర్నాలో పోర్టు పింఛనర్లు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పిఎస్ ప్రకాష్‌రావు, అడ్వైజర్ అన్నెపు నారాయణరావు, పోర్టు పింఛన్‌దారులు పాల్గొన్నారు.

గాయపడిన కార్మికురాలికి సహాయం

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ సిఆర్‌ఎంపి డిపార్ట్‌మెంటులో పనిచేస్తూ గాయపడిన ఎన్ సోములమ్మకు తోటి కార్మికులు, పర్మినెంటు కార్మికులు కలిసి రూ.22,800 ఆర్థిక సహాయం అందించారు. జనవరి 25వ తేదీన పని ప్రదేశంలో ఇనుప రాడ్డు పడడంతో ఆమె కాలు విరిగింది. కాలుకు కట్టుకట్టడంతో నడుపూరులో ఇంటి వద్దే ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో కార్మికులు ఆమె ఇంటికి వెళ్లి సిఐటియు నాయకులు శశిరెడ్డి, పి.గురప్ప, జి శ్రీనివాసరావు ద్వారా సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సైట్ లీడర్ రాజు, సూపర్‌వైజర్ అశోక్ పాల్గొన్నారు. కష్టంలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన కార్మికులను సిఐటియు నాయకులు అభినందించారు.

సహాయం అందిస్తున్న సిఐటియు నాయకులు

42 మందికి హెచ్ఐవి పరీక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని మజ్జిపేట, చిప్పాడ గ్రామాల్లో ఎపి ఎయిడ్స్ నియంత్రణా సంస్థ ఆధ్వర్యాన గురువారం హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. 42 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ కిషోర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మజ్జిపేటలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఆరిలోవ : 33/11 కెవి సబ్‌స్టేషన్ ఫీడర్ల నిర్వహణ, చెట్లు నరికివేత పనుల నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఇందిరానగర్, ఆదర్శనగర్, రవీంద్రనగర్, విశాలాక్షినగర్, రెవెన్యూ కాలనీ, బిఎన్ఆర్ నగర్, తోటగరువు, హనుమంతవాక కొండ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పశువుల పరిరక్షణపై శిక్షణ

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని వెంకటాపురంలో ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా పశువుల పరిరక్షణపై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పశువుల పోషణను పాండ్రంగి పశువైద్యాధికారి అనుపమ రైతులకు వివరించారు. రైతులు పాడి పశువులను కొనుగోలు చేసినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేగ దూడలకు మూడు నెలల వరకు తల్లి పాలు ఎక్కువగా ఇవ్వాలని చెప్పారు. ప్రతి నెలా టీకాలు వేయించాలని సూచించారు.

ముగిసిన జర్నలిస్టుల క్రికెట్ పోటీలు

విజేతగా నిలిచిన పరవాడ జట్టు

ప్రజాశక్తి-పరవాడ

మండలంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మసిటీలో రెండు రోజులపాటు నిర్వహించిన రొంగలి కారు నాయుడు మెమోరియల్ జర్నలిస్టుల క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల్లో ఏడు జట్లు పాల్గొనగా, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానంలో వెబ్ టైగర్స్, తృతీయ స్థానంలో వెబ్ వారియర్స్ క్రికెట్ టీములు నిలిచాయి. విజేతలకు విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పిపి.లాల్ కృష్ణ, డీజీఎం గిరిధర్ భక్షి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్, పరవాడ సిఐ పి.ఈశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతులను అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా వెబ్ టైగర్స్ జట్టుకు చెందిన సుధీర్, ఉత్తమ బౌలర్‌గా పరవాడ క్రికెట్ జట్టుకు చెందిన రాజశేఖర్, ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా అనకాపల్లి జట్టుకు చెందిన సతీష్ నిలిచారు. బహుమతుల ప్రధానోత్సవం తర్వాత విజేతగా నిలిచిన పరవాడ క్రికెట్ టీం సభ్యులు బొలెరో వాహనంపై ట్రోఫీతో ఫార్మాసిటీ వీధుల్లో విజయోత్స ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మాసిటీ ఎమ్‌డి లాల్ కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులకు రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో జర్నలిస్టులు మంచి క్రీడా స్పూర్తిని ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ జర్నలిస్టుల స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.లోకేష్, ఎమ్‌డి.రాజు, విజేత జట్టు కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆనందం వ్యక్తం చేస్తున్న పరవాడ జర్నలిస్టుల జట్టు



నినాదాలు చేస్తున్న నేవీ నిర్వాసితులు

మంత్రిని కలిసిన నేవీ నిర్వాసిత జెఎసి పెద్దలు

ప్రజాశక్తి -రాంబిల్లి

ఎన్ఎఒబి నిర్వాసితుల సమస్యలపై నేవీ నిర్వాసిత జెఎసి 8 గ్రామాల పెద్దలు గురువారం రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను కలిశారు. తమ సమస్యలను మంత్రికి విన్నవించారు. దీనికి స్పందించిన మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రతి రేషన్ కార్డు హోల్డర్‌కు రూ.13వేలు చొప్పున పది నెలల పాటు ఇస్తామని, మేజర్ సన్స్‌కి భృతి ఇచ్చే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఏడాదిలో రెండు నెలలు ఇవ్వమని, ఆ సమయంలో వేట నిషేధం ఉంటుందని తెలిపారు. ప్రతి బోటుకు రూ.2.50 లక్షలు ఇస్తామన్నారు.

మరో వైపు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వాడనర్సాపురం ఎన్ఎఒబి ప్రధాన గేట్ ముందు నేవీ నిర్వాసితులు చేపట్టిన ఆందోళన 109వ రోజు గురువారం కొనసాగింది. తమ న్యాయమైన డిమాండ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంపై నిర్వాసితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది గ్రామాలు నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలీని సన్మానిస్తున్న వైసిపి నాయకులు, ముస్లిములు

సినీ నటుడు ఆలీకి సన్మానం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

ప్రముఖ సినీ హాస్యనటుడు, వైసీపీ నేత ఆలీకి గురువారం రాత్రి ఘన సన్మానించారు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో కలిసి గురువారం రాత్రి ఆయన వడ్డాది విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలీకి స్థానిక వైసీపీ నేత డి.నారాయణమూర్తి, బైన మణికంఠ, ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికి సాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆలీతో కొంతమంది సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించారు.

ఘనంగా కనకదుర్గ పండగ

ప్రజాశక్తి- సబ్బవరం

మండలంలోని పైడివాడ అగ్రహారం గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారి పండగ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అమ్మవారికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో బండ్లవేషాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సీరం అప్పలరాజు, మాజీ సర్పంచ్ బొబ్బరి కన్నారావు, మాజీ ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గి నాయుడు, ఉప సర్పంచ్ రాపర్తి అరుణ ముత్యాలయుడు, కోన సత్యనారాయణ, గొంతిన పైడిరాజు, అక్కిరెడ్డి అచ్చిబాబు, రాము, చిన్న నాయుడు, కోన నాగరాజు, శివరామ ప్రసాద్, భగవాన్, బొబ్బరి శ్రీను, బండ కనకరాజు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని ఎ.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్టు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.అనురాధ, ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు చేతులు మీదుగా విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా కష్టపడి చదివి 100శాతం మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని కోరారు. ఉపాధ్యాయులు సూరెడ్డి బాబూరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఐక్యంగా కృషి చేసి పరీక్షల్లో మంచి మెరిట్ సాధించాలన్నారు. బయాలజీ ఉపాధ్యాయులు లెక్కల ఎరుకు నాయుడు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ సింగంపల్లి అర్జున, ట్రస్ట్ సభ్యులు లెక్కల సత్యనారాయణ, లెక్కల కోటేశ్వరరావు, యడ్ల గోవింద, ఉపాధ్యాయులు, 90 విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని వేచలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన పాఠశాల హెచ్ఎం డిఎన్.మూర్తి, ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు, పూర్వ విద్యార్థుల చేతులు మీదుగా గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రెడ్డి శేషగిరిరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితే ఉత్తమ స్థానంలో ఉంటారన్నారు. ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు, ఉపాధ్యాయులు సూరెడ్డి బాబూరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లెక్కల సత్యనారాయణ, సిహెచ్.నాగేష్, వేచలపు వంశీ, ఉపాధ్యాయులు, 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కశింకోట

మండలంలోని జి.భీమవరం గ్రామంలో గురువారం అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధి కరణం లోవరాజు, గ్రామ సర్పంచ్ హనుమంత వెంకట లక్ష్మణరావు, ఎంపిటిసి అల్లం శంకర్, మాజీ సర్పంచ్ పచ్చికొర విజయ్ రామచంద్ర, భక్తులు పాల్గొన్నారు.

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించే డ్రాయింగ్, హ్యాండ్లూమ్ వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ వంటి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సుల్లో చేరే వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ తెలియజేశారనిజిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 13వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. డ్రాయింగ్ లోయర్ గ్రేడ్ ఫీజు వంద రూపాయలు, హయ్యర్ గ్రేడ్ 150 రూపాయలు, హ్యాండ్లూమ్ వీవింగ్, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ లోవర్ గ్రేడ్ 150, హయ్యర్ గ్రేడ్ 200 రూపాయలు చెల్లించాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో వివరాలు పరిశీలించి నిర్ధిష్ట ఫీజు చెల్లించి, దరఖాస్తులు పూర్తి చేసి, అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మార్చి 13 లోగా అందజేయాలని కోరారు.

పంటల ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-యలమంచిలి

రబీ సీజన్‌లో పంటలు వేసుకొనే రైతులంతా తమ పంట వివరాలను ఆర్‌బికెలో ఈకెవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని అనకాపల్లి జిల్లా వ్యవయాధికారి బి.మోహనరావు అన్నారు. మండలంలోని పలుచోట్ల పంటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము, పెసర, నువ్వు మొదలైన రబీ సీజన్ పంటలు 1545 ఎకరాల్లో వేసినట్లు నమోదు జరిగిందని వివరించారు. పులపర్తి రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించి కియోస్క్ పనితీరును పరిశీలించారు. రైతులతో ముచ్చటిస్తూ ధాన్యం కొనుగోలు తొలుత 15వ తేదీ చివరి రోజుగా భావించినప్పటికీ దాన్ని ఈ నెల 28 వరకు పొడిగించడం జరిగిందని చెప్పారు. దీన్ని రైతులంతా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యాక్రమంలో ఎడిఎ రవిప్రకాష్, ఎఒ ఉమాదేవి, ఏఈఒ రాజు, విఎఎ అనురాధ, రైతులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు

వైభవంగా మరిడిమాంబ జాతర

పూజలు చేస్తున్న ఎంపీ సత్యవతి దంపతులు

ప్రజాశక్తి-అనకాపల్లి

పట్టణంలోని విజయరామరాజుపేటలో 116 సంవత్సరాల చరిత్ర కలిగిన మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమ పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద పలు స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో అన్న ప్రసాదన కార్యక్రమం నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. భారీ విద్యుదాలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారిని ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి విష్ణుమూర్తి దంపతులు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు, జిల్లా జడ్జి ఫణి కుమార్, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పలక యశోద, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, పీలా లక్ష్మి సౌజన్య తదితర ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దాడి మోహన్‌రావు, శ్రీనివాసరావు, మందపాటి జానకి రామరాజు, పలక రవి, జాజుల రమేష్, పీలా రాంబాబు, మల్ల సురేంద్ర, గ్రామ కమిటీ ప్రతినిధులు ఆళ్ల శివరామ సత్యనారాయణ, పలక రాము, బొబ్బిలి అప్పారావు, పిట్ల బుడ్డేశ్వరరావు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న ఎంవిఆర్ తనయుడు సతీష్

మరిడిమాంబను దర్శించుకున్న ఎంవిఆర్ తనయుడు సతీష్

మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త, ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సతీష్ అమ్మవారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహాంజలి ప్రతినిధులు

ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఊపిరితిత్తుల వ్యాధితో గత కొన్నేళ్లుగా బాధపడుతున్న దేవరాపల్లి గ్రామానికి చెందిన శ్రీకాకుళం సత్యనారాయణ కుమారుడు దుర్గప్రసాద్‌కు స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ రూ.15వేలు ఆర్థిక సాయం అందించింది. గురువారం ఆర్గనైజేషన్ ప్రతినిధులు దుర్గప్రసాద్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు సహాయం అందించాలన్న ఆలోచన, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు జొన్నాడ త్రినాథ్, బోగేష్, కనకరాజు, నళిని పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎంపిడిఒ తదితరులు

ఆయుష్మాన్‌భవ హెల్త్ కార్డుల రిజిస్ట్రేషన్‌పై సమీక్ష

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలంలో ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులు రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని ఎమ్‌పిడిఒ కొంకి అప్పారావు ఆదేశించారు. మండలంలోని జె.తుని, ఎన్‌జి పాలెం, చింతలపాలెం సచివాలయాల్లో ఆయుష్మాన్ భవ కార్డులపై వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏయే వాలంటీర్లు ఎంత వరకు రిజిస్ట్రేషన్ చేశారో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.

టిడిపి, వైసిపి ప్రభుత్వాల హయాంలో మోసం

ప్రజాశక్తి-అనకాపల్లి : తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఆధునికీకరించడంలోనూ, రైతులను, కార్మికులను ఆదుకోవడంలోనూ వైసిపి, టిడిపి ప్రభుత్వాలు మోసం చేశాయని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి ఆరోపించారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని గురువారం ఆయన సందర్శించి కార్మికులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానంలో భాగంగా సుగర్ ఫ్యాక్టరీని ఆధునికీకరిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. రూ.2500 కోట్లు కేటాయించడం ద్వారా సుగర్ ఫ్యాక్టరీని ఆధునికీకరించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు పీలా మురళి, పాకలపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

ఒంపోలులో ఎంపిడిఒ పర్యటన

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని ఒంపోలు గ్రామంలో స్థానిక ఎంపీడీవో రవికుమార్ గురువారం పర్యటించారు. గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్లలను సందర్శించారు. త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఫ్లెక్సీలు పూర్తిగా నిషేధమని, ఇంకా ఉంటే వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి పి.ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ రవికుమార్

పాఠశాలలో డిఇఒ ఆకస్మిక తనిఖీలు

హెచ్‌ఎం, ఉపాధ్యాయునికి షోకాజ్ నోటీసులు

విద్యార్థుల నోట్స్‌ను పరిశీలిస్తున్న డిఇఒ వెంకటలక్ష్మమ్మ, ఎంఇఒ

ప్రజాశక్తి-సబ్బవరం
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా అమలు జరుగుతున్న 'కృషి' 50 రోజుల ప్రణాళిక గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కృషి టైం టేబుల్ గురించి తెలియదన్న ఉపాధ్యాయులు పివి.భాస్కరరావుకు, తెలియజేయనందుకు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్.చిన్నమ్మాయికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల నోట్ బుక్స్‌ను పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులకు అందజేసిన బైజూస్ టాబ్‌లను విద్యార్థులు ఉపయోగిస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. 3, 4, 5 తరగతుల విద్యార్థుల వర్క్ బుక్స్‌ను పరిశీలించారు. విద్యార్థులచే పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిఇఒ వెంట సిసి వై.వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి ఎస్.అప్పలరాజు ఉన్నారు.

ఘనంగా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - చోడవరం
చోడవరం గౌరీశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, సినీ నటుడు ఆలీ ప్రారంభించారు. ఆరు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాల్లో హైదరాబాద్ సురభి నాటకాలు ఏర్పాటు చేశారు. ముందుగా గురువారం సురభి కళాకారులు భక్త ప్రహ్లాద నాటకాన్ని ప్రదర్శించారు. తరువాత రోజుల్లో బాలనాగమ్మ, పాతాళభైరవి, భూకైలాస్, బ్రహ్మంగారి చరిత్ర ప్రదర్శిస్తారు. శివరాత్రి రోజున సినీ నేపథ్య గాయకురాలు గీతా మాధురి సంగీత కచేరి ఏర్పాటు చేశారు. నటుడు ఆలీని స్థానిక ముస్లిం సోదరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధి అప్పల జయదేవ్, ఆలయ కమిటీ ఛైర్మన్ గూడూరి సత్తిబాబు, ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యారావు, ఈవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సినీ నటుడు ఆలీ, ఎమ్మెల్యే ధర్మశ్రీ తదితరులు

పార్టీ బాధ్యత కన్వీనర్లు, గృహ సారథులదే

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట
గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులదేనని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. బుచ్చియ్యపేటలో గురువారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గహసారథులకు పార్టీ బీమా సదుపాయం కల్పిస్తుందని చెప్పారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కోలా గురువులు మాట్లాడుతూ నవరత్నాలను ప్రవేశ పెట్టి, 99 శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాకారపు నాగేశ్వరి దేవి, జెడ్పిటిసి దొండ రాంబాబు, వైసిపి మండల అధ్యక్షులు కొల్లిమల్ల అచ్చం నాయుడు, కోరుకొండ అప్పలనాయుడు, దాకారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది : సంక్షేమ పథకాలు ప్రజలకు వాలంటీర్ల ద్వారా నేరుగా అందుతున్నాయో లేదో తెలుసుకోవడం గృహ సారథుల బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. బుచ్చియ్యపేట మండలం విజయ రామరాజుపేట తులసీ కల్యాణ మండపంలో గురువారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తి, కొలిమల్ల అచ్చం నాయుడు గేదెల సత్యనారాయణ, సర్పంచి ఎల్లపు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

హెరిటేజ్ పాల సేకరణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అచ్యుతాపురం
మండలంలోని వాడ నరసాపురం గ్రామంలో గురువారం హెరిటేజ్ డెయిరీ నూతన పాల సేకరణ కేంద్రాన్ని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని డెయిరీల కంటే అధిక ధర హెరిటేజ్ ఇస్తున్నట్లు చెప్పారు. పాడి పశువులకు కృత్రిమ గర్భాదారణ ఇంజక్షన్ రూ.50కే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. డెయిరీ రైతులకు రూ.2 లక్షల విలువచేసే ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు కె.రాంబాబు, కె.మణి, జి.సత్యవేణి, కె.మోరయ్య, కె.కాశీరావు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హెరిటేజ్ డెయిరీ మేనేజర్ శేషు

మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు నాగజగదీశ్వరరావు

రాజధానిపై బూటకపు ప్రకటనలు మానుకోవాలి

ప్రజాశక్తి- అనకాపల్లి
రాష్ట్ర రాజధాని విషయంలో మంత్రులు బూటకపు ప్రకటనలు మానుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖపట్నంలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో పారిశ్రామిక వేత్తలు మీ రాష్ట్ర రాజధాని ఏదని ప్రశ్నించారని, దీనిపై ఆర్థిక శాఖ మంత్రి విశాఖ ఒకటే రాజధాని అని అన్నారని తెలిపారు. మరో వైపు సజ్జల రామకృష్ణారెడ్డి మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామని, అంబటి రాంబాబు మూడు రాజధానులపై సందేహమే అక్కరలేదని ప్రకటించగా, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మరోలా ప్రకటన చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, సలహాదారులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. మూడు రాజధానుల విషయం కోర్టులో ఉండగా పారిశ్రామికవేత్తలను నమ్మించడానికి, ప్రజలను గందరగోళం పరిచేందుకు ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం రాజకీయాలతో ప్రజలను, పారిశ్రామికవేత్తలను వంచన, దగా చేసి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సమావేశంలో పార్టీ నాయకులు మల్ల గణేష్, దూలం ప్రసాద్ పాల్గొన్నారు.

శివాలయం 16వ వార్షికోత్సవం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని మేడిచర్ల గ్రామంలో భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామివారి ఆలయ 16వ వార్షికోత్సవం ఆలయ ట్రస్టు సభ్యులు గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పూడి మంగపతిరావు నిర్మించిన ఈ ఆలయ వార్షికోత్సవ వేడుకలను ప్రతి ఏటా ఆయన కుటుంబ సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకుని భారీ అన్నసంతర్పణ, పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి విశేష పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూడి నారాయణమూర్తి, పూడి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు రొంగలి మహేష్, నాయకులు అదిరెడ్డి మహేష్, రెడ్డి అప్పలనాయుడు, బొడ్డు వెంకటరావు, వేచలపు చినబాబు, బొడ్డు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటారు అపహరణ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో రక్షిత మంచినీటి పథకానికి చెందిన విద్యుత్ మోటారును మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. దీంతో గ్రామంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీనిపై సర్పంచ్ పడాల నాగభూషణం గురువారం బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆరోగ్య జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - కశింకోట
ఉద్యోగ విరమణ చేసిన వారు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని కన్నూరుపాలెం ఆయుర్వేద వైద్యాధికారి కోనాడ లావణ్య అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగులు సంఘం సభ్యులకు గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలు పాటించడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. సమయానికి ఆహారం తీసుకోవాలని, వీలైనంత సమయం యోగా చేయాలని సూచించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేసి ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి లావణ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులు

గ్రామ సరిహద్దులపై సర్వే చేపట్టాలి

జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషా రాణి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని గునుపూడి,చ బంగారమ్మపేట రెవిన్యూ సరిహద్దులపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషా రాణి గునుపూడి సచివాలయంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. గునుపూడి రెవెన్యూ పంచాయతీ కావడంతో భూములపై వచ్చే ఆదాయమంతా గునుపూడి పంచాయతీకే వస్తుందని, సరిహద్దు గ్రామమైన బంగారమ్మపేటకు రెవెన్యూకు ఆదాయం రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని, బంగారమ్మపేటకు సర్వే నెంబర్లు కేటాయించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ మేరకు శిరీషారాణి ఇరు గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సర్పంచ్ గోసల నరసమ్మ, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, బంగారమ్మపేటకు ఆదాయం వచ్చేలా సరిహద్దులు కేటాయించాలని కోరారు. ఈ మేరకు రెవిన్యూ అధికారులు సర్వే చేపట్టి నివేదికను అందజేయాలని శిరీషా రాణి సూచించారు. అనంతరం సంపద తయారీ కేంద్ర నిర్మాణ స్థలాన్ని పరిశీలించి వెంటనే షెడ్డు నిర్మాణం ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ మూర్తి, గునుపూడి సర్పంచ్ అయినంపూడి చిన పేర్రాజు, ఎంపీడీవో సీతారామరాజు, పిఒపిఆర్డి వెంకటనారాయణ, ఆర్ఐ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, సర్వేయర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శిరీష రాణి

ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న హెటిరో కంపెనీ ప్రతినిధులు

హెటిరో ఆధ్వర్యాన

మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి గురుకులంలో హెటిరో డ్రగ్స్ కంపెనీ సౌజన్యంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. గురువారం కంపెనీ ప్రతినిధులు ఎం సుబ్బారెడ్డి, ఎస్.కుల్లాయి రెడ్డి, ఎంఎన్‌వివిఎస్ రెడ్డి చేతుల మీదుగా ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు తాగునీటి సమస్య తలెత్తకుండా మూడు లక్షల రూపాయలతో గురుకులంలో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు.సిఎస్ఆర్ ఫండ్స్‌తో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంపై ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ శారద, వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, గణపతిరావు, అంబేద్కర్, హెటిరో సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

గ్రామాల్లో డ్రోన్ సర్వే

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలోని వెంకటాపురం, కొడవటిపూడి గ్రామాలలో గురువారం రెవెన్యూ సిబ్బంది డ్రోన్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సర్వేయర్ పైలా రజిత మాట్లాడుతూ, కొడవటిపూడి, వెంకటాపురం గ్రామాల్లో సుమారు 3000 ఎకరాలలో డ్రోన్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పైల నాని, గ్రామ రెవెన్యూ అధికారి వెంకటసుధ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు జ్వరాలు

ప్రజాశక్తి -గొలుగొండ:కొయ్యూరు మండలం రావణాపల్లి, వైఎన్.పాకల గ్రామాల్లోని వసతి గృహాలకు చెందిన 16 మంది విద్యార్థులు జ్వరాలతో బాధపడుతూ హాస్టల్ వార్డెన్‌తో కలిసి గొలుగొండ మండలం కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. వైద్యాధికారి ఎన్.హరిప్రవీణ్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, హాస్టల్ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. చేతులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు జ్వరాలు అధికంగా ఉన్నాయని, ఈ విషయాన్ని వసతి గృహ ఉన్నతాధికారులకు తెలియజేస్తే వైద్య శిబిరాలు నిర్వహిస్తారని వార్డెన్‌కు సూచించారు.

ఆసుపత్రికి వచ్చిన విద్యార్థులు

అధికారులతో మాట్లాడుతున్న డిపిఒ

సంపద తయారీ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో ఏర్పాటు చేసిన సంపద తయారీ కేంద్రాన్ని గురువారం జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషా రాణి పరిశీలించారు. శిక్షణా కేంద్రంగా ఎంపిక కావడంతో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై ఆరా తీశారు. ఎంపిక చేసిన గ్రామాలకు చెత్త నిర్వహణపై శిక్షణ ఇవ్వాలన్నారు. చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ మూర్తి, ఎంపీడీవో సీతారామరాజు, పిఒపిఆర్డి వెంకటనారాయణ, ఉప సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని డిఎల్ పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కాపీ రైటింగ్ పుస్తకాలను అందజేశారు. కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ, వైసీపీ నాయకులు లోడగల చంద్రరావు, బొల్లం బాబ్జి, శేషారత్నం, గొర్ల బాబూరావు, గింజాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఇకెవైసి నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి -యస్ రాయవరం: పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ నెల 25వ తేదీ లోపు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బి. మోహనరావు తెలిపారు. మండలంలోని దార్లపూడి గ్రామంలో పర్యటించిన ఆయన రబీ ఈ పంట నమోదు చేసిన పొలాలను పరిశీలించారు. రబీ పంట కాలంలో తీసుకోవలసిన చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సౌజన్య, విస్తరణాధికారి నూకరాజు పాల్గొన్నారు.త

సూచనలు ఇస్తున్న మోహనరావు

వినోద్‌రాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:మండలంలోని మాజీ ఎంపీపీ, తెలుగుదేశం సీనియర్ నాయకులు గేదెల వినోద్ రాజు జన్మదిన వేడుకలు తన స్వగృహంలో గురువారం ఘనంగా జరిగాయి. పార్టీ కార్యకర్తలు, బంధువులు, స్నేహితులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:మండల కేంద్రంలో శిరిడి సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవం నేమాని గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ప్రత్యేక పూజలు చేసి ఊరేగించారు.సామూహిక అభిషేకాలు చేశారు. అనంతరం భారీ ఎత్తున అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీను, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ రమణయ్య

శివరాత్రి ఏర్పాట్లుపై ఆరా

ప్రజాశక్తి -గొలుగొండ:మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని దారమఠం ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను నర్సీపట్నం రూరల్ సిఐ రమణయ్య గురువారం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఎస్సై నారాయణరావుకు సూచించారు. సిబ్బందిని పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, స్నానాల ఘట్టాలు, వస్త్ర మార్పులకు అనువుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గర్భగుడిలోకి ఎవరికి ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు ఇచ్చారు. మూడురోజుల జరిగే శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేస్తుందన్నారు. ఆయనతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ అల్లు సత్యనారాయణ, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, కమిటీ సభ్యులు ఆదపురెడ్డి పెంటయ్యనాయుడు, పూజారి మణి పాల్గొన్నారు.

సందడిగా శివపార్వతుల కల్యాణం

ప్రజాశక్తి- చీడికాడ :మండల కేంద్రంలో శివపార్వతుల కళ్యాణం గురువారం వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ శివాలయం వద్ద ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందాలు, డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా నల్లమారెమ్మ జాతర

ప్రజాశక్తి -మాకవరపాలెం:మండలంలోని కొండల అగ్రహారంలో నల్లమారమ్మ తల్లి జాతరను .గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏటా స్థానికులు అమ్మవారి జాతరను వైభవంగా జరుపు కుంటారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వెంకటరాజు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి తీర్థం

ప్రజాశక్తి- రావికమతం:మండల కేంద్రంలో ఆంజనేయస్వామి తీర్థ మహోత్సవం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఎడ్ల పందెం పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు తెల్లవారుజాము నుంచి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలను చేపట్టారు. ప్రతి ఏడాది మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవం గురువారంతో ముగిసింది.

బారులు తీరిన భక్తులు

బాలికల వసతిగృహ

సమస్యల పరిష్కారానికి కృషి

-మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ -అలసత్వం వహించిన సిబ్బందిపై వేటు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలో లింగరాజుపాలెం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహాన్ని బిసి వెల్ఫేర్, సినీ ఆటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ సందర్శించారు. బాలికలకు మౌలిక వసతులు లేవని వచ్చిన వార్తలపై మంత్రి స్పందించి వసతి గృహంలో గదులు, మరుగుదొడ్లను పరిశీలించి ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, పాఠశాల భవనం చుట్టూ సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రక్షిత మంచినీటి పథకం కింద ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని, తక్షణమే ఈ భవనమును ఆధునీకరించడానికి రూ.6కోట్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు. నూతన భవనానికి రూ.36 కోట్లు సిఎం జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారని, స్థలం పరిశీలనలో ఉందని తెలిపారు. విద్యా వ్యవస్థ ఈ దుస్థితిలో ఉండడానికి చంద్రబాబే కారణమని, జగన్మోహన్ రెడ్డి విద్యకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అందరికి తెలుసునని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన ప్రిన్సిపాల్, ముగ్గురు బోధనా సిబ్బందిని సస్పెండ్ చేస్తున్నామన్నారు. ఆయన వెంట పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఏ.కృష్ణమోహన్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సౌకర్యాలు లేవు : విద్యార్థినులు

మండలంలోని లింగరాజుపాలెం గ్రామంలో బాలికల వసతి గృహంలో అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ, ఇక్కడి సిబ్బంది తరగతులను సరిగ్గా నిర్వహించ లేదని, సిలబస్ ఇంకా పూర్తి కాకపోవడంతో పరీక్షలకు సన్నద్ధం కాలేకపోతున్నామని తెలిపారు. వసతులు, స్నానపు గదులు లేక వరండాలో లైట్లు ఆర్పి బెడ్ షీట్లు అడ్డుపెట్టుకుని రాత్రిపూట స్నానాలు చేస్తున్నామని తెలిపారు. ఈ విషయమై విచారణ చేపట్టిన బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్వరి, మహిళా కమిషనర్ సభ్యురాలు గడ్డం ఉమ మాట్లాడుతూ, త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప లక్ష్మీపతి, ప్రాజెక్ట్ డైరెక్టర్, అనకాపల్లి డిప్యూటీ డిఇఓ ప్రేమ్ కుమార్, ఎంఈవో మూర్తి పాల్గొన్నారు

కనీస సౌకర్యాలు ఏవీ?

మాజీ ఎమ్మెల్యే అనిత

వసతి గృహాన్ని మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేని ఈ ప్రభుత్వం నాడు నేడు పేరిట వేల కోట్ల అవినీతికి పాల్పడుతుందని ఆరోపించారు. త్వరతగతిన సమస్యలను పరిష్కరించి ఇప్పటికైనా అధికారులు విద్యార్థినులకు సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆమె వెంట పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

హాస్టల్ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి

హాస్టల్‌ను జాయింట్ కలెక్టర్ తనిఖీ

లింగరాజుపాలెం గ్రామంలో బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పాఠశాల తరగతి గదులు, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించిన ఆమె విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల భవనం మార్చేందుకు దార్లపూడి గ్రామంలో భవనాన్ని పరిశీలించారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి -రావికమతం:కవగుంట, కేబీపీ అగ్రహారం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం, నవధాన్యాలు సాగు పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. మండలంలో కవగుంట గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులకు తగు శిక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. రసాయనిక ఎరువులతో పండించిన పంటలను తినడంతో పలు అనారోగ్యాలకు గురవుతున్నామని తెలిపారు. కనీసం ప్రతి రైతు 50 సెంట్లలో ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటి రామలక్ష్మి, కెబిపి అగ్రహారం సర్పంచ్ ప్రసాదు, ఆర్‌బికే ఇంచార్జ్ శరత్, ఎన్‌డిపి గంగరాజు, వివోఏలు పాల్గొన్నారు.

యస్.రాయవరం:మండలంలోని గుడివాడలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు, మహిళ సంఘాల సభ్యులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంటి రామ గోవిందు, సర్పంచ్ దూళి శ్రీనుబాబు, మాజీ సర్పంచ్ ఎన్ వెంకటపతిరాజు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని సత్యవాణి మృతి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్)లో తెలుగు భాష ఉపాధ్యాయిని సత్యవాణి ఆకస్మికంగా మృతి చెందారు. 30 సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించారు. అంకిత భావంతో విద్యను బోధిస్తూ సహోద్యోగులతో మంచి స్నేహభావాన్ని పాటిస్తూ ఆకస్మిక మరణంతో జీర్ణించుకోలేకపోతున్నామని ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాశక్తి -మాకవరపాలెం:మండలంలో అనుమతులు లేకుండా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ రామకృష్ణారావు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాటాడుతూ, మండలంలో తూటిపాల, తాడపాల గ్రామాల మధ్య ఉన్న జాజిగెడ్డతో పాటు జెరాయితీ భూమిలో ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు

కేన్సర్ బాధితురాలికి స్పందన చేయూత

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలో గుడివాడ గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మధుసూరి రాధకు గురువారం స్పందన చేయూత పౌండేషన్ ఆధ్వర్యాన రూ.22,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్.వెంకటపతిరాజు, వైద్యులు అనిల్ వర్మ రాము పాల్గొన్నారు.

సహాయం చేస్తున్న సంస్థ ప్రతినిధులు

రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని నాగన్నదొరపాలెం జీడి ఉత్పత్తిదారుల రైతు సంఘం కలెక్షన్ సెంటర్‌ను అనకాపల్లి జిల్లా ఉద్యానవనశాఖ జిల్లా అధికారి ప్రభాకర్‌రావు సంఘం సభ్యులతో కలిసి సందర్శించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామంలో నిర్మించిన కలెక్షన్ సెంటర్‌ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు. పండించిన పంటలను శుద్ధి చేసుకుని అధిక ధరలకు అమ్ముకొని ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారి సుదర్శన, రైతు బరోసా కేంద్రం సిబ్బంది నరేష్, ఎఫ్‌పిఒ అధ్యక్షులు మాకిరెడ్డి వరహాలబాబు, సెక్రటరీ పెట్ల గణేష్, డైరెక్టర్‌లు నర్సిపల్లి సత్యనారాయణ, ఇసంశెట్టి అప్పలనాయుడు, పెట్లచంటి, మాకిరెడ్డి సత్యనారాయణ, రాజాన పైడితల్లి, ఇసంశెట్టి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభాకర్‌రావు

వెలుగు సిబ్బంది పనితీరు మెరుగుపడాలి

ప్రజాశక్తి-పాడేరుటౌన్: స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలక్రిష్ణ ఆదేశించారు. వెలుగు అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలని స్పష్టం చేసారు. స్వయం సహాయ సంఘాల ఏర్పాటులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించనని హెచ్చరించారు. స్థానిక కాఫీ హౌస్ సమావేశ మందిరంలో 11 మండలాల వెలుగు క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. కొత్త సంఘాల ఏర్పాటు, స్వయం సహాయ సంఘాల గ్రేడ్లు, బుక్ కీపింగ్, బ్యాంకు లింకేజీ, రైతు ఉత్పత్తి దారుల సంఘాల పనితీరు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్పత్తులపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐటిడిఎ పరిధిలో కొత్తగా 1100 స్వయం సహాయ సంఘాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశిస్తే 467 ఏర్పాటు చేసారన్నారు. మిగిలినవి 633 సంఘాలను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్ని సంఘాలకు బ్యాంకు లింకేజీ ఇచ్చారని వెలుగు సిబ్బందిని ప్రశ్నించారు. జి.మాడుగుల, జికె వీధి మండలాల్లో నిర్మిస్తున్న ఎకోపల్పింగ్ యూనిట్‌లో మహిళా సంఘాలు భాగ స్వామ్యం కావాలన్నారు. ఈ సమావేశంలో వెలుగు ఎపిడి మురళి, ఎల్‌డిఎం రవితేజ, అధికారులు పాల్గొన్నారు.

పరీక్షిస్తున్న వైద్యులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు రక్తహీనతపై పిహెచ్‌సి వైద్యాధికారి శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించి జ్వర లక్షణాలు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అశ్విని శైలజ, హెల్త్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాస్, బి.జయలక్ష్మి, ఎం.సోమేష్, ఏఎన్‌ఎం లక్ష్మీ, సిబ్బంది శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పాడేరు: ఆకస్మికంగా మృతి చెందిన కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ కుటుంబానికి సహోద్యోగులు, పలువురు దాతలు ఆర్థిక సహాయాన్ని అందించి ఆసరాగా నిలిచారు. జిల్లాలోని పాడేరు డివిజన్ పెదబయలు మండలం కిముడుపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో పని చేస్తున్న కాంట్రాక్టు పారామెడికల్ హెల్త్ అసిస్టెంట్ కోడా గోపాల్‌రావు అకాల మరణం పొందిన సంగతి విధితమే. దీనిపై స్పందించిన కాంట్రాక్ట్ పారామెడికల్ వైద్య ఆరోగ్య ఉద్యోగుల యూనియన్ తరపున గోపాలరావు కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించేందుకు పలువురు సహ ఉద్యోగులు, దాతలు ముందుకు వచ్చారు. యూనియన్ నాయకులు శెట్టి నాగరాజు, లక్ష్మణ్‌రావు వాట్సాప్ ద్వారా తోటి మిత్రులకు సమాచారం ఇచ్చి రూ.76,504 ఆర్థిక సాయాన్ని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు అప్పలనర్స ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా గోపాలరావు కుటుంబానికి అందజేశారు.